● అప్పా జంక్షన్‌లో

# మరో ప్రపంచం

చేరువలో ఔటర్ రింగ్‌రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం.. ఒకవైపు విద్యా సంస్థలు, విహార స్థలాలు.. మరోవైపు హిమాయత్‌సాగర్, గండిపేట్ లాంటి ప్రఖ్యాత జలాశయాలు, మృగ నయనీ పార్క్.. ఇంకోవైపు గోల్కొండ కోట, లహరీ, ప్రగతి రిసార్ట్ వంటి హాలిడే స్పాట్‌లు.. ఇన్ని పర్యాటక ప్రాంతాలు, మెరుగైన సౌకర్యాలు సమీపంలో ఉండే అప్పా జంక్షన్‌లో ఓ నూతన ప్రపంచం నగరానికి పరిచయం కాబోతోంది. గేటెడ్ కమ్యూనిటీకే సరికొత్త నిర్వచనం చెప్పేలా 'ఎగ్జిక్యూటివ్ పార్క్' ముస్తాబవుతోంది. దీని సృష్టికర్త గిరిధారి కన్‌స్ట్రక్షన్స్. జీవో నెం. 86 రాకతో 2007లో కొత్త ప్రాజెక్టులు చేపట్టడానికి బిల్డర్లు ఎవరూ సాహసించలేదు. ఆ సమయంలో పర్మిషన్లు తీసుకున్నా బిల్డర్లను వేళ్లమీద లెక్కపెట్ట గలవచ్చంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అలా తీసుకున్న వాటిలో ఓ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టే ఈ ఎగ్జిక్యూటివ్ పార్క్. పర్మిషన్లలాగే ప్రాజెక్టును సైతం అందరికంటే ముందుగానే కొనుగోలుదారులకు అందించేందుకు సన్నాహాలు చేస్తోంది గిరిధారి కన్‌స్ట్రక్షన్స్.



### హాట్‌కేకుల్లా ఫ్లాట్ల అమ్మకం..

ప్రశాంత జీవనానికి అనువైన ప్రాంతంలో ప్రాజెక్టు అంటే కొనుగోళ్లకు ఎవరైనా ఎగిరి గంతేస్తారు. ఎగ్జిక్యూటివ్ పార్క్ ప్రాజెక్టు విషయంలోనూ అదే జరిగింది. అప్పా జంక్షన్.. అనగానే ఔటర్ రింగ్‌రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం, విద్యాసంస్థలు, విహార స్థలాలు అతి చేరువలోనే ఉండటం, ఐటీ కారిడార్‌కు, నగరానికి పదినిమిషాల్లో చేరుకోవటం వంటి అనుకూలాంశాలు ఫ్లాట్లు హాట్‌కేకుల్లా అమ్ముడవటానికి తోడ్పడ్డాయి.

### ప్రాజెక్టు ప్రత్యేకతలెన్నో..

ఎనిమిదిన్నర ఎకరాల్లో ఎగ్జిక్యూటివ్ పార్క్‌ను తీర్చిదిద్దుతున్నారు మొత్తం పది బ్లాకుల్లో 518 ఫ్లాట్లు నిర్మిస్తున్నారు. ఒక్కో బ్లాక్ ఏడు అంతస్తులు ఉంటుంది. మొదటిదశలో 320 ఫ్లాట్లు నిర్మించారు. వీటి పనులు డిసెంబర్ నాటికి పూర్తి కానున్నాయి. ఎగ్జిక్యూటివ్ పార్క్‌లో నివసించే వారికి భద్రతపై ఎలాంటి ఆందోళన అవసరం లేదు. ఇరవై నాలుగు గంటల భద్రతా ఏర్పాట్లు ఇందులో ఉన్నాయి. నేటి తరం యువత మెచ్చే టట్లుగా ప్రాజెక్టు తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టులో పచ్చదనం ఓ ప్రధాన ఆకర్షణ. ప్రాజెక్టు దగ్గర్లోన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ కాలువ దీరి ఉండటంతో మంచినీటి సమస్యలు ఉండే అవకాశం లేదు.

### ట్రెయిన్ మోడల్ ప్లే స్కూల్..

ప్రాజెక్టులో నివసించే వారి పిల్లల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మూడేళ్ల నుంచి ఐదేళ్ల లోపు ఉండే చిన్నారులకు రైలు మాదిరిగా ఉండే ప్లే స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. వారు స్కూలు వాతావరణానికి అలవాటు పడేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ఈ స్కూలు దోహదం చేస్తుంది. అలాగే చిన్నారులు ఆడుకోవడానికి ప్రత్యేకమైన మైదానం ఇక్కడి ప్రత్యేకత. ఈ సదుపాయాలన్నీ ఇంచుమించు డిసెంబర్‌కు అటు ఇటుగా పూర్తి చేసి ఇచ్చేందుకు సంస్థ కృషి చేస్తోంది.

### చదువుల కోసం బెంగక్కర్లేదు..

స్వామీ నారాయణ్ గురుకులం, గ్లెండేల్ అకాడమీ, రావూస్ ట్యుటోరియల్స్, సుజాత పబ్లిక్ స్కూల్, శ్రీనిధి ఇంటర్నేషనల్ లాంటి ప్రఖ్యాత విద్యా సంస్థలు ఈ వెంచర్‌కు కూతవేటు దూరంలోనే ఉన్నాయి. షాదన్, భాస్కర లాంటి మెడికల్ కాలేజీలు, వైద్య సంస్థలు చెంతనే ఉన్నాయి. ఇక్కడి నుంచి నగరానికి 15 నిమిషాల్లో వెళ్లొచ్చు.

---

### ...బరు నాటికి పూర్తి..



...గ్రూపులను దృష్టిలో పెట్టుకుని ...కు రూపకల్పన చేశాం. కనెక్టి... ...ఉండటంతో ట్రాన్స్‌పోర్ట్ విష... ...ఎలాంటి సమస్యలు ... అన్ని బ్లాకుల్లో 70 శాతం స్లాబు పనులు పూర్త... ...వచ్చే డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

– కె. ఇంద్రసేనా రెడ్డి, మేనేజింగ్ పార్ట్నర్, గిరిధారి కన్‌స్ట్రక్షన్స్

---

### దిగ్గజాలు వస్తుంటే దిగులంటారేం!



వందల కోట్ల పెట్టుబడులతో బడా కంపెనీలన్నీ హైదరాబాద్ రియల్ మార్కెట్‌లో ప్రవేశిస్తున్నాయి. బెంగుళూరు కేంద్రంగా పని చేస్తున్న 'మంత్రి డెవలపర్స్' ఈ మధ్యనే ఐటీ కారిడార్ వద్ద భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. గచ్చిబౌలీలో 'డీఎల్‌ఎఫ్' నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. 'యూనిటెక్' భారీ వెంచర్‌కు సన్నాహాలు మొదలెట్టింది. రియల్ మార్కెట్‌లో దూసుకుపోతున్న బెంగుళూరు, చెన్నైలను కాదని బడాబడా కంపెనీలన్నీ హైదరాబాద్‌కు ఎందుకొస్తున్నాయి? అక్కడి కంటే ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతున్నందుకే కదా?

■ మార్కెట్ పడిపోయిందని ఎవరైనా అంటే నేను కలలో కూడా నమ్మను. ఎందుకంటే ఔటర్ రింగ్‌రోడ్డుకు సమీపంలో ఉన్న మా వెంచర్‌కు లభిస్తున్న స్పందన ఎలా ఉందో తెలుసు కాబట్టి!

– ఇంద్రసేనారెడ్డి,
ఎండీ, గిరిధారి కన్‌స్ట్రక్షన్స్